పత్రికాప్రకటన కాకినాడ మార్చి 14, 2019.

## కలక్టరేట్‌లో ఎన్నికల కంట్రోల్ రూమ్

## ఎన్నికల పర్యవేక్షణకు ప్రత్యేక విభాగాలు

## నోడల్ అధికారులుగా రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్

## - - సుమిత్ కుమార్ గాంధీ, డిఎఫ్ఓ నందిని సలారియా

జిల్లాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు మరియు సాధారణ ఎన్నికల పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూమ్ ను పూర్తి స్థాయిలో కాకినాడ కలక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలను పర్యవేక్షణను ఈ కంట్రోల్ రూమ్ నుండి చేపడుతారు. ఈ కంట్రోల్ రూమ్ పర్యవేక్షక అధికారిణిగా డిఎఫ్ఓ నందిని సలారియాను నియమించారు. ఈ కంట్రోల్ రూమ్‌లు సమాచార విభాగం, 1950 టోల్ ఫ్రీ నెంబరు, ఇవిఎమ్‌ల నిర్వహణ విభాగం, ఐసిటి యాఫ్‌ల హెల్ప్ లైన్, మీడియా మోనిటరింగ్ సెల్, అభ్యర్థుల వ్యయ పరిశీలక విభాగం, సి-విజిల్, సువిధ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసారు. మీడియా మోనిటరింగ్ విభాగం ద్వారా ప్రతికలు మరియు టివిలలో వచ్చే వార్తల విశ్లేషణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘున, ఫెయిడ్ న్యూస్ మరియు సోషల్ మీడియా వంటి అంశాలను పర్యవేక్షించడానికి అవసరమైన టివిలు, కంప్యూటర్లు ఏర్పాటుతోపాటు కౌసల్ గోదావరి శిక్షణ పొందిన యువత సేవలను వినియోగిస్తున్నారు. పత్రికలలో మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే వార్తలను పర్యవేక్షించడానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును రామహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్‌కుమార్‌గాంధీ పర్యవేక్షిస్తున్నారు. కోడ్ ఉల్లంఘునపై వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసారు. కంట్రోల్ రూమ్‌లో ఏర్పటు చేసిన వివిధ విభాగాలకు సిబ్బందిని కేటాయించడంతోపాటు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఎన్నికల పర్యవేక్షణకై కంట్రోల్ రూమ్‌లో చేసిన ఏర్పాట్లను మరియు ఎన్నికల పర్యవేక్షణను జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా గురువారంనాడు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు చూపించి వాటి పనితీరును వివరించారు.

( సమాచార శాఖచే జారీ)